

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 18 జులై 2025 పేజీలు 8


## మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- మైనార్టీ వ్యక్తికి అతిత్వరలో మార్కెట్ చైర్మన్ పదవి
- మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 200 ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి





**మక్తల్ మేజర్‌న్యూస్:** మైనార్టీలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర పాడి, పశుసంవర్ధక, క్రీడా, యువ జన శాఖమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలోని రాయల్ ఫంక్షన్‌హాల్‌లో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలోఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం.. రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా 200 మంది ముస్లిం

మిగతా 2లో

## రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తిలో ఏర్పాటు

- పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ పబ్లిక్ లైబ్రరీ ఒక వరం
- యూనియన్ బ్యాంక్ సహకారం అభినందనీయం
- ఎంపీ మల్లు రవి. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సిఎస్ ఆర్‌లో భాగంగా ఏర్పాటుచేసిన డిజిటల్ లైబ్రరీని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్‌సాగర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతకు డిజిటల్ లైబ్రరీ ఒక వరమని అన్నారు. ఈ డిజిటల్ లైబ్రరీ ద్వారా పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని విషయా లను ఆన్లైన్‌క్లాసెస్ ద్వారా వినవచ్చని చెప్పారు. అంతేకాకుండా, ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విషయాలు కూడా డిజిటల్ లైబ్రరీలో మిళితమై ఉన్నాయని వాటిని గ్రంథాలయానికి వచ్చే విద్యా ర్థులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో తాగునీటి సమస్య గురించి విద్యార్థులు ప్రస్తావించగా ఎమ్మెల్యే మెగా రెడ్డి స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి డిజిటల్ లైబ్రరీ వనపర్తిలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిఆర్‌డిఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






## జడ్చర్ల సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ తనికిలు

- గంటల కొద్ది ఆగిపోయిన రిజిస్ట్రేషన్లు
- డాక్యుమెంట్ రైటర్ల ఫోన్ల తనిఖీలు



జడ్చర్ల సబ్ రిజిస్టర్ సమ్మయ్యను విచారిస్తున్న ఏసీబీ

**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల సాబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారుల తనిఖీలు చేపట్టారు. కార్యాలయంలో కొందరు అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో కార్యాలయంలో సోదాలు చేపట్టినట్ల ఏసీబీ డీఎస్పీ సిఎచ్ బాలకృష్ణ పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఏసీబీ డీఎస్పీసి ఎచ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి కార్యాలయంలోని రిజిస్ట్రేషన్‌కు సంబం ధించిన పత్రాలను పరి శీలించారు. కార్యా లయంపై పిర్యాదులు ఉన్నమాట నిజమే అయిన ఎప్పటిలాగే తనికిలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత రెండు మూడు రోజుల నుంచి కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్ పత్రాలను సబ్‌రిజిస్టర్ సమ్మయ్యను అడిగి తెలుసు కున్నారు. కానీసబ్ రిజిస్టర్ కార్యాలయం న వీంవంలోని పలువురు డాక్యుమెంట్ రైటర్లఫోన్‌లు తీసుకొని విచారిస్తున్నారు. ఇదిఇలా ఉంటే సబ్‌రిజిస్టర్ కార్యాల యం సమీపంలోని డాక్యుమెంట్ రైటర్లు ఏసీబీ దాడుల నేపథ్యంలో తమ దుకాణాలకు తాళాలు వేసుకొని వెళ్లిపోవ డం పలు అనుమానాలకు తావిస్తుం ది. కాగా ఇటీవల జడ్చర్ల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొందరుఅధికారులు ఇండ్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసేందుకు భారీ మొత్తంలో లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు పలు సోషల్ మీడియాలో పోస్ట్లు వైరల్ కావడం ఇదే సమయంలో తనికిల పేరుతో దాడులు జరగడం పలు అనుమానాలకు తావిస్తుంది. సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాల నేపథ్యం తెలుసుకున్న పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నీ అధికారులు తమ కార్యాలయాల్లో ఎవరిలేకుండా జాగ్రత్త పడినట్లు సమాచారం.




వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ సి ఎచ్ బాలకృష్ణ



సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఫోన్‌లు తీసుకొని పెట్టుకున్న అధికారులు

## నడిగడ్డలో విత్తనపత్తి రైతుల ఆందోళన

- కంపెనీలు, ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు
- కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి రైతుల నిరసన
- మొత్తం పత్తి విత్తనాలను కొనుగోలు చేయిస్తాం - జిల్లా కలెక్టర్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సీడ్ పత్తి రైతులకు న్యాయం చేయాలంటూ గద్వాల కలెక్టరేట్ ఎదుట రైతులు పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. సీడ్ పత్తి కంపెనీలు, ఆర్గనైజర్లు నిలువు దోపిడీ చేస్తున్నారని, నడిగడ్డలో 30 ఏళ్లుగా 40 మంది ఆర్గనైజర్లు 40వేల మంది రైతులతో చెలగాటం ఆడుతున్నారని, సాగు చేసిన సీడ్ పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి పత్తి పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని, కలెక్టర్ తమ దగ్గర హామీ ఇచ్చే దాకా ధర్నాను విరమించబోమని, నడిగడ్డలో ఉన్న రైతులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గరకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా భారీ భద్రతను

మిగతా 2లో

## లింగ నిర్ధారణ పరీక్ష పై వైద్యులు విచారణ



**అమరచింత, మేజర్ న్యూస్:** లింగ నిర్ధారణ ఫిర్యాదు పై గురువారం అమరచింత మున్సిపాలిటీ లోని మూడవ వార్డులో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వైద్య అధికారులు విచారణ చేపట్టారు. ఈ మేరకు పట్టణానికి చెందిన ఓ గర్భిణి కర్నూలు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ పరీక్ష చేసుకొని ఆ తర్వాత అబార్షన్ చేసుకున్నట్టు హైదరాబాదులోని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కర్నూలు జిల్లా డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ వై. నాగప్రసాద్ బాబు, లీగల్ అడ్వైజర్ ఎస్. సుమలత, మీడియా ఎక్స్టెన్షన్ అధికారి శ్రీనివాసులు, వనపర్తి జిల్లా వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మంజుల, డాక్టర్ రవికుమార్, సూపర్వైజర్ నరసింహారావు, డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు ఉమ్మడిగా విచారణ చేపట్టారు. కర్నూలు జిల్లా లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లింగ నిర్ధారణ పరీక్ష చేసుకున్నట్టు ఫిర్యాదు వచ్చిందని దీని పై విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు ఫయాజ్, రూపశ్రీ ,ఏఎన్ఎం, ఆశ వర్కర్ రషీదా తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవార్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీమోజీ ఏకగ్రీవం



**గండీడ్ మేజర్ న్యూస్:** పెద్దవార్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బీమోజీ, బీసీ సెల్ అధ్యక్షులుగా ఈటె చెన్నయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులుగా గొల్ల ఆశన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వడ్డే రాజులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహారావు, లీగల్ సెల్ అధ్యక్షులు పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మన్యపు రెడ్డి,వెంకన్న గౌడ్, ఆంజనేయులు గౌడ్,దస్తయ్య, దిగంబర్ రావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డలో విత్తనపత్తి రైతుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులు, ఆర్గనేజర్లతో సమావేశం ఏర్పాటు చేసి సీడ్ పత్తి రైతుల సమస్యలపై కంపెనీల ప్రతినిధులు మరియు ఆర్గనైజర్లు ముందస్తుగా కలెక్టర్, పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాల న్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన పత్తి రైతులకు రాజకీయ,ప్రజా సంఘాల మద్దతు. గురువారం సీడ్ కంపెనీలకు వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం ముందు పత్తి సీడ్ పండించే రైతుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి, బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్, పాలమూరు అధ్యయన వేదిక సంఘాలు మద్దతు ఇచ్చి రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాలు మాట్లాడుతూ క్రాసింగ్ ప్రారంభమయ్యే సందర్భంలో, ఇప్పటికే ఎకరానికి లక్షకు పైగా పెట్టుబడి పెట్టగా ఇప్పుడు కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కొత్త నాటకానికి తెరలేపారని కేవలం ఎకరానికి రెండు క్వింటాలే కొంటామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మీకు విత్తనాలు అవసరం లేనప్పుడు మీకు సరిపడా ఎకరాలకు మాత్రమే ఫౌండేషన్ సీడ్ ఇవ్వకుండగా మధ్యలో ఇలాంటి కిటుకు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. బేషరతుగా కంపెనీలు రైతులు పండించిన సీడ్ పంట మొత్తం కంపెనీలు యధావిధిగా కొనుగోలు చేయాలని లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. కలెక్టర్ సమక్షంలో కంపెనీ ప్రతినిధులు మరియు ఆర్గనైజర్లు పాల్గొని రైతులు పండించిన పంట మొత్తాన్ని కొంటామని హామీ ఇవ్వడంతో కలెక్టర్ మరియు ఎస్పీ రాష్ట్ర వ్యవసాయశాఖ జేఏడీ రైతుల దగ్గరికి వచ్చి పండించిన మొత్తాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఆయా కంపెనీల నుండి రాతపూర్వకంగా హామీ తీసుకున్నామని చెప్పడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

***మొత్తం విత్తనాలు కొనుగోలు చేయిస్తాం – జిల్లా కలెక్టర్***

సీడ్ పత్తి రైతులు పండించిన మొత్తం విత్తనాలు కొనేలా కంపెనీల ప్రతినిధులు ఒప్పుకున్నారని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. కలెక్టరేట్ లోని సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రైతుల పండించిన మొత్తం విత్తనాలు కొనేలా చర్చలు జరిపామన్నారు. రైతుల డిమాండ్లకు అనుగుణంగా రైతులకు మేలు చేకూరే విధంగా పలు అంశాలను చర్చించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, బుచ్చిబాబు, బీజేపీ నాయకులు రామాంజనేయులు, రజక జయశ్రీ, బీఆర్ఎస్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కుర్వ పల్లయ్య, పాలమూర్ అధ్యయన వేదిక ఇక్బాల్, సీఐటీయూ నాయకులు నరసింహ, ప్రజా సంఘాలు మరియు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని సాధించాలి

**- రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా**
**- కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**కొత్తపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు తమకు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యం సాధించాలని, ప్రతి ఒక్కరికీ రోజుకు 24 గంటల సమయమే ఉంటుందని, కానీ ఆ సమయంలో ఎవరైతే తమ లక్ష్యం కోసం కృషి చేస్తారో వారే జీవితంలో ఎదుగుతారని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా అన్నారు. విద్యాశాఖ కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆమె బుధవారం రాత్రి మరికల్ కస్తూర్బా పాఠశాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి సందర్శించారు. గురువారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజక వర్గంలోని కొత్తపల్లి మండలం నిడ్జింత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఆ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని విద్యార్థులతో కలిసి వారూ టిఫిన్ చేశారు. అల్పాహారం బాగుందని హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ సభ్యులను ఆమె అభినందించారు. పాఠశాలలో అల్పాహారం అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందని పాఠశాల హెచ్ ఎం ను అడిగారు. 80 నుంచి 90 శాతం పెరిగిందని హెచ్ ఎం సమాధానం ఇవ్వడంతో వందశాతం పెరగాలని ఆమె సూచించారు. తర్వాత అక్కడే ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత (%ు/జు% మీడియం) పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో అందిస్తున్న అల్పాహారం పథకాన్ని విద్యార్థులు వినియోగించుకుని శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ప్రస్తుత నారాయణ పేట ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ 15 సంవత్సరాల క్రితం జనగామ జిల్లా నాగారం జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్నారని, మీలాగే ప్రభుత్వ బడిలోనే ఇలాగే ప్రార్థనలో నిలబడే వారని, కానీ ఇప్పుడు ఐఏఎస్అయ్యారని ఆమె తెలిపారు. సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలరని అన్నారు. అర్జునుడు పక్షి కన్ను పై బాణం గురి పెట్టిన కథను ఈ సందర్భంగా యోగితా రాణా విద్యార్థులకు ఉదాహరిస్తూ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐ ఏ ఎస్ కావడానికి తానే ఒక ఉదాహరణ అని అన్నారు. 2047 వరకు మీరంతా గొప్ప గొప్ప స్థాయిల్లో ఉంటారనీ, ఉండాలని ట్రైనీ కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి,కలెక్టర్, కడ అధికారి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యంగ్ ఓరియంటేషన్ లో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన రోల్ ప్లే కన్వర్జేషన్ ను పరిశీలించారు. ఐదో తరగతి విద్యార్థులకు స్వయంగా ముఖ్య కార్యదర్శి యోగితా రాణా లెట్ బీ ఫ్రెండ్స్ అనే ఆంగ్ల పాఠాన్ని బోధించారు. వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. పక్కన గదిలో ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఎక్స్ ఎల్ -1 డిజిటల్ క్లాస్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్ వాడుతున్నారా లేదా ? అని ప్రత్యేకంగా చూడాలని, వారంలో ఒకరోజు పాఠశాలకు వెళ్ళి గంట పాటు టీచర్ బోధించే ఆంగ్ల పాఠాన్ని పర్యవేక్షించాలని డీఈఓ గోవిందరాజులును ఆమె ఆదేశించారు. చివరగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా శాఖ అధికారులతో గంట పాటు విద్యా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలపై గంట పాటు సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, జాయింట్ డైరెక్టర్లు వెంకట నరసమ్మ, మదన్, ఆర్జెడి విజయలక్ష్మి, తహసిల్దార్ జయ రాములు పాఠశాల హెచ్ ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అరుణమ్మ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ భాద్యతలు తీసుకోవడం హర్ష దాయకం

**- రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** అరుణమ్మ కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మరో అవకాశం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్గా గురువారం బాధ్యతలు తీసుకోవడం హర్షదాయకమని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికైన మొదటి రోజు నుండి కూడా ఎలాంటి విశ్రాంతి లేకుండా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి అనేక ప్రజా సమస్యల పరిష్కారంలోకృషి చేస్తున్న ఎంపి డికె అరుణమ్మకు ఆమె కష్టానికి జాతీయ ఆహారభద్రత చైర్మన్తో పాటు జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలుగా జెపిసి సభ్యురాలుగా, మహిళా సాధికారికత కమిటీ సభ్యురాలుగా నియామకం కావడం మన పాలమూరుకు ఎంతో అదృష్టమన్నారు పార్లమెంటరీ పరిధిలో ఉన్న నారాయణపేట జిల్లాలోని పెండింగ్ లో ఉన్న కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ కోసం, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం నిరంతరము చేస్తున్న కృషికి ఫలితంగా కేంద్రం మంచి హోదానిచ్చిందన్నారు. మొట్టమొదటి సారిగా ఆమె దక్షిణ భారతదేశానికి చెందిన వ్యక్తిగా మాత్రమే కాకుండా ఒక మహిళ నేతగా ఆ పదవికి ఎన్నుకోబడడం భారతీయ జనతా పార్టీ మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తుందన్నారు బుధవారం కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ ను వికారాబాద్ కొడంగల్ దౌల్తాబాద్ బలంపేట మీదుగా డీపీఆర్ పూర్తిచేయడం వెనక మాత్రమే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న జాతీయ రహదారుల అభివృద్ధి కి నిధుల నిధుల విడుదల చేయడం వెనక ఆమె కృషి ఎంతైనా ఉందన్నారు ఆమెకి ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా మరియు పాలమూరు పార్లమెంటరీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

## మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

(మొదటిపేజీ తరువాయి)

మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజవర్గంలో ప్రతి ఏటా కనీసం 500 మంది మైనారిటీలకు ఉచిత కుట్టు మిషన్లను ఇకపై అందజేస్తామని, ఒకకుట్టు మిషన్తో ఒకకుటుంబం జీవనోపాధి పొందవచ్చని తెలిపారు. ఈ తరహాలో మైనారిటీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అతి త్వరలో మైనారిటీ వ్యక్తికి మార్కెట్ చైర్మన్ పదవిని కేటాయించనున్నట్లు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు.తాను మక్తల్ లోనే పుట్టానని, ఇదే మక్తల్ ప్రజల మధ్య పెరిగానని,తన చావు మక్తల్ లోనే అని మక్తల్ నియోజకవర్గం కోసం ఇతర నియోజకవర్గాల కంటే రెండింతల నిధులు తీసుకొచ్చి ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తానని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి భావోద్వేగంతో తెలిపారు.దీంతోపాటు జిల్లా షెడ్యూల్ కులాల సమాఖ్య లిమిటెడ్ పెద్ద జట్రం, న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మరో 35 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, జిల్లా మైనారిటీ ఆఫీసర్ రషీద్, నాయకులు మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, కోళ్ల వెంకటేష్, కట్ట సురేష్ గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య అర్చక సమైక్య ఏకగ్రీవ ఎన్నిక

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శఠగోపం శ్రీనివాసచార్యులు**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సమాఖ్య హైదరాబాద్ జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీని ప్రకటించడం కోసం రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరు శ్రీకాంత్ స్వామి,జెఎస్ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లావాసి శఠగోపం శ్రీనివాసచా ర్యులు, రాష్ట్ర ముఖ్య సలహాదారుగా మడపతి బుచ్చిలింగం సమన్వయకర్తగా బాలకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా సాయి రాఘవేంద్ర శర్మ, వనపర్తి జిల్లా అధ్యక్షులుగా మున్ననూరు వెంకటయ్య చారి, గద్వాల జిల్లా అధ్యక్షులుగా తిరునగరి నరేంద్ర చార్యులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులుగా దుర్గి శ్రీకాంత్ శర్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అనంతరం వివిధ జిల్లా అధ్యక్షులు ఆయ ఆయా నియోజకవర్గాలు, మండలాలలో కమీటీలను వేయాలని తీర్మానించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల నిర్వహణలో భాగంగా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం యొక్క బాధ్యతతో వారి ఆర్థిక ఇతరత్రా సౌకర్యాలు కల్పించడం కోసం ప్రతి గ్రామం నుండి సభ్యులు కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య సలహాదారు మడపతి బుచ్చిలింగం కోరారు.

## ప్రమాదకరంగా ఉన్న బావి..!



**కేటిదొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గంగని పల్లె గ్రామానికి వెళ్లి రోడ్డు మార్గంలో అంతర్రాష్ట్ర రైల్వే బ్రిడ్జివద్ద ప్రమాదకరంగా బావి ఉంది. ప్రయాణికులు కొంచెం అటు ఇటుగా ప్రయాణం చేస్తే నేరుగా బావిలోకి దూసుకెళ్లే అవకాశం ఎక్కువగా ఉంది. చాలా సంవత్సరాల నుంచి ఈ సమస్య ఇలానే కొనసాగుతూ వస్తుంది పరిష్కారం అనేది కనిపించడం లేదు. కనీసం రోడ్డుకు బావి అంచున రక్షణ వలయం ఏర్పాటు చేసిన ప్రమాదం జరిగేందుకు ఆస్కారం తక్కువగా ఉంటుందని ప్రయాణికులు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదాలు జరగక ముందే రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరారు.

## ముగిసిన జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం

### - ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ భాస్కర్‌ను సన్మానించిన విద్యార్థులు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాల, మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్-2) ఈ నెల 11 వ తేదీ నుంచి నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ 17వ తేదీతో ముగిసింది. చివరి రోజున ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. గత వారం రోజుల నుంచి ఈ స్పెషల్ క్యాంపుకి సహకరించిన గ్రామ ప్రతినిధులకు, ప్రజలకు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశాము అని యన్.యస్.యస్ ఆఫీసర్ కె. భాస్కర్ తెలిపారు. ముగింపు కార్యక్రమంలో హార్టికల్చర్ విద్యార్థులు మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ కలిసి ఈ క్యాంప్ గురించి ప్రత్యేక శ్రద్ధచూపంచడం మరియు సహకారం అందించినందుకు వైస్ చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, కె. రామకృష్ణా రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, గట్టు మన్యం, పంచాయతీ కార్యదర్శి, హకీం పాషాకి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రొఫెసర్ భాస్కర్ నిసన్మానించారు. 26 మంది హార్టికల్చర్ విద్యార్థులు, బాల్ నాగన్న, జి.రాములు, వెంకటయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన న్యాయ వాదులు



**కోస్గి మేజర్‌న్యూస్:** కోస్గి మున్సిఫ్ కోర్టులు న్యాయ వాదిగా విధులు నిర్వహిస్తున్న అడ్వొకెట్ భీమేష్ పై బుధవారం రాత్రి దాడి చేయడంతో కోస్గిబార్ అసోసియేషన్ సభ్యులందరూ గురువారం విధులను బహిష్కరించారు. కోస్గి బార్ అసోసియేషన్ సభ్యుడు అయిన అడ్వకేట్ మడుగు భీమేష్ పై నిన్న జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ న్యాయ విధులను బహిష్కరించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గందే ఓంప్రకాశ్ తెలిపారు. రాష్ట్రంలో లాయర్ల రక్షణగా ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదుల తోపాటు ప్రధాన కార్యదర్శి శకనప్ప, ప్రభాకర్, వెంకట నర్సింహ గౌడ్, సంతోష్, రాజలింగం, తాజ్ ఖాన్, రాజు రెడ్డి, మల్లేష్, భీమేష్, మురళి, పాల్గొన్నారు.

## నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలి

### - జల సాధన సమితి కో కన్వీనర్ నర్సింహ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు తొందరగా పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహ విజ్ఞప్తి చేశారు. కాచ్వార్ దగ్గర ఈ పథకం ద్వారా రిజర్వాయర్ల కు ఎత్తిపోసే పైపుల పనులు పరిశీలించారు. అదేవిధంగా ఈ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. భూమి పూర్తిగా కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తోపాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఎకరా భూమి 40 లక్షలు ఇవ్వాలని అన్నారు.

## సామాజిక బాధ్యతతో యూనియన్ బ్యాంక్ చేస్తున్న సేవలు అభినందనీయం

### - స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ మల్లురవి. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు నైపుణ్యాలు అందించేందుకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లుఅన్నారు. వనపర్తి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (%=ాజుు×%) ను నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శాసన సభ్యులు మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ గ్రామీణ యువతకు నైపుణ్యాలు అందించేందుకు రూరల్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ఉపాధి అవకాశాలను పెంపొందిం చేందుకు ఈ శిక్షణ సంస్థల పాత్ర కీలకం అని పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం వచ్చేవారికి వేగంగా శిక్షణ కల్పించి ఉపాధి మార్గం చూపించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో యువతకు నైపుణ్యవంతమైన శిక్షణలు అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరిగి, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి వారికి స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే విధంగా వివిధ రంగాల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు చెప్పారు. వనపర్తి లోని మొట్టమొదటి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నెలకొలుపుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ సహకారంతోనే ఇంత వేగంగా ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం భాస్కరరావు, రీజనల్ హెడ్ సత్యనారాయణ, ఎల్డి ఎం శివకుమార్, సాయి ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, శిక్షణ సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 21న మంత్రుల చేతుల మీదుగా మహిళా శక్తి సంబరాలు

### - టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో ఈనెల 21న నిర్వహించే ఇందిర మహిళ శక్తి సంబురాలు, రేషన్ కార్డు లబ్ది దారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మరియు బహిరంగ సభలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న మంత్రులకు ఎంపీ ఎమ్మెల్యేలకు స్వాగతం స్వాగతం పలుకుతూ అచ్చంపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం లో ఈనెల 21 మధ్యాహ్నం 3 గంటలకు ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా నూతన రేషన్ కార్డుల బజార్లకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఎంపీ, మంత్రుల, ఎమ్మెల్యేలు టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క, దామోదర్ రాజా నరసింహ, జూపల్లి కృష్ణారావు, స్థానిక డాక్టర్ మల్లు రవి మరియు నియోజవర్గ లు పాల్గొంటారని కావున అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - విద్యార్థుల హాజరుపై శ్రద్ధ వహించాలి - ఎంఈఓ భాస్కర్ శర్మ



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల విద్యాధికారి భాస్కర్ శర్మ కోడేరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ప్రకారం విద్యార్థులకు ఇవ్వవలసిన క్వాంటిటీ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారమైన భోజనం అందించేవిధంగా ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని తెలియజేశారు. మోడల్ స్కూల్ పాఠశాలలో 424 మంది విద్యార్థులు ఉండగా 340 మంది విద్యార్థులు హాజరవుతున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవేంద్ర తెలియజేశారు. పదవతరగతిలో 54 మందివిద్యార్థులు ఉండగా రెగ్యులర్‌గా 40 మంది వస్తున్నట్లుగా మండల విద్యాధికారి గుర్తించి రెగ్యులర్‌గా రాని విద్యార్థులపై శ్రద్ధ వహించే విధంగా ప్రతి ఒక్క టీచర్ ఇద్దరు పిల్లల్ని అడాప్ట్ చేసుకొని ప్రతిరోజు పిల్లలు వచ్చే విధంగా పేరెంట్స్ తో ఫోన్లో మాట్లాడి లేదా పర్సనల్‌గా మీటింగ్ఏర్పాటు చేసి విద్యార్థులు రెగ్యులర్‌గా వచ్చేటట్టు కృషి చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ రాఘవేంద్రకి ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో 100% పాస్ అయ్యేవిధంగా కృషి చేయాలని తరగతి టీచర్లను ఆదేశించారు. మండలం లో మోడల్‌స్కూల్‌లో ఉన్నటువంటి వసతులు ఏ పాఠశాల లో లేవు కాబట్టి పిఎం శ్రీ పాఠశాలగా ఎంపికైనందుకు అన్ని రకాల వసతులు సమకూర్చుకునేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి కోరారు. ఈ కార్యక్రమంలో పి. నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## జులై 19న బీసీ కులాల నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేద్దాం

### - బిసి కులాల ఐక్య వేదిక కన్వీనర్ రాము యాదవ్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బిసి కుల సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాని విజయవంతం చేద్దాం కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్న నేటికీ బీసీలను అగ్రకుల పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని రాజకీయ పదవులలో చట్టసభలలో బీసీలకు సమన్యాయం జరగడం లేదన్నారు. బీసీ కుల గణన సర్వే రిపోర్ట్ బయట పెట్టకుండా నామమాత్రపు లెక్కలు చూపిస్తూ స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు కోసం పోరాడుతామన్నారు. చట్టసభలలో విద్య, ఉద్యోగ రంగాలలో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు. అగ్రకుల రిజర్వేషన్ల అమలు కు రాజ్యాంగ సవరణ చేసుకుని పార్లమెంట్‌లో బిల్లు పెట్టుకుని ఉన్న జనాభా కంటే ఎక్కువ రిజర్వేషన్లు పోందుతున్నారు. కానీ వెనకబడిన వర్గాల రిజర్వేషన్ అమలు కోసం కనీసం శాసనసభలో పార్లమెంటులో బిల్లు పెట్టే ఆలోచన పార్టీలు చేయకపోవడం అంటే బీసీలను రాజకీయం అణచివేయాడమే ప్రధాన లక్ష్యం గా చెపవచ్చు. ఈనెల19న బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తకోట మండల కేంద్రంలోని క్యూఆర్ ఫంక్షన్ హాల్ గార్డెన్ నందు నియోజకవర్గ స్థాయి బీసీ కుల సంఘాల నాయకులు బీసీ కులాల ప్రస్తుత, మాజీ ప్రజా ప్రతినిధులు, మేధావులు, విద్యావంతులు, యువకులు, విద్యార్థులతో రౌండ్ టేబుల్ సమావేశన్ని పెద్ద ఎత్తున నిర్వహించి బిసి కులాల భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తామని రాములు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటన్న గౌడ్ మాజీ వార్డు సభ్యులు భాస్కర్ నాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం చాపల భాస్కర్ మత్స్యకార సేవా సంఘం అధ్యక్షులు టీజీ మహేష్ సిటీ కేబుల్ బాలు బిజెపి ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్ బిజెపి కార్యదర్శి కిషన్ నాయక్ టిడిపి సీనియర్ నాయకులు కొత్త గంగాధర్ సంత రాము గిరి రమేష్ చారి బీఎస్పీ ఇన్చార్జి వినోద్ పంతులు, బిసిఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పి .తిరుపతయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కాకుండా నష్టపరిహారం చెల్లించాలి : భూ భాదితులు ధర్నా

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా రైతులు భూములు కోల్పోతున్నారు రైతులకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం కాకుండా రైతులు నష్టపోకుండా పరిహారం అందించాలని స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు గురువారం భూ బాధితులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ నారాయణపేటకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సహకరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నష్టపరిహారం చెల్లిస్తామన్నారు కానీ ప్రస్తుతం నష్టపరిహారం విషయంలో ప్రభుత్వం తక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందజేయడం సమంజసం కాదన్నారు భూసేకరణకు వచ్చిన అధికారులు దాదాపుగా. 20 లక్షల వరకు నష్టపరిహారం వస్తుందని చెప్పి ఇప్పుడు అందులో సగం డబ్బులు మాత్రమే చెల్లిస్తం అంటే ఎలా అంటూ రైతులు వాపోతున్నారు కాగా గురువారం మధ్యాహ్నం నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూభాధితులకు పరిహారం చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హాజరు కావాల్సి ఉంది ఈ విషయం తెలుసుకున్న భూ భాదితులు మున్సిపల్ పార్క్ దగ్గర కొనసాగుతున్నదీక్ష శిబిరం నుంచిఆర్డీఓ కార్యాలయనికి వచ్చి ధర్నా నిర్వహించారు ముందస్తుగా పోలీసులు అక్కడికి చేరుకొని చేరుకున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో భీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

### - మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**కోయిల్‌కొండా మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి ,ఎంపిటిసి, సర్పంచులు భీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రం సమీపంలో ఉన్న వీరభద్ర స్వామి దేవాలయం దగ్గర భీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. నారాయణపేట భీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు (మాజీ ఎమ్మెల్యే) రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పథకాల గురించి ప్రజల తరఫున ఉండి కాంగ్రెస్ కార్యకర్తలను గ్రామాలలో నిలదీయాలని ఆయన కోరారు. కార్యకర్తలు ప్రజల తరఫున ఉండి గ్రామాలలో సమస్యలు ఉంటే పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. భిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీకి బలంగా ఉండి గ్రామ గ్రామాలలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని తెలియజేశారు. భీఆర్ఎస్ పార్టీ నారాయణపేట సమన్వయకర్త రవీందర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, భీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాజీపూర్ మాజీ సర్పంచ్ కల్పనా బచ్చి రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శశికళభీ0 రెడ్డి, కొత్లాబాద్ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,బి రవి, మల్లయ్య యాదవ్, రాజ వర్ధన్ రెడ్డి ,వాసు రాథోడ్ , నారాయణ గౌడ్ ,శ్యాంసుందర్ జి, కరుణాకర్ రెడ్డి, జామల్పూర్ గోవర్ధన్ గౌడ్ ,జమాల్పూర్ శివా ,హరి సింగ్ ,వెంకట్ నాయక్ ,గోపాల్ యాదవ్ ,అంజనేయులు యాదవ్ పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా అవగాహన కార్యక్రమం




**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని విజన్ ఏ టు జె ఆర్గనైజేషన్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు. గురువారం జక్లేర్ రైల్వే స్టేషన్లో ఈ అంశం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు పిల్లల అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని. చైల్డ్‌హెల్ప్ లైన్ నంబర్ 1098 లేదా 1800-1027-222 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టారు మరియు విజన్ ఏ టు జె సోషల్ మూబలైజర్ అయిన రమేష్ శైలజ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట పట్టణం ఎస్ఆర్ గార్డెన్‌లో ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా మంజూరు అయిన కుట్టు మిషన్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తోపాటు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తో కలిసి ముస్లిం మహిళలకు పంపిణి చేశారు.

## పెద్దలను దోచి పేదలకు పంచిన మహనీయుడు పండుగ సాయన్న

### - మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్‌న్యూస్:** పెద్దలను దోచి పేదల కడుపు నింపిన మహనీయుడు పండుగ సాయన్న అని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కొనియాడారు.తెలంగాణ రాబిట్ హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... నిజాం కాలంలోనే ఉన్న వాళ్లను దోచిపెట్టి పేదోళ్లకు పంచిన బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ పండుగ సాయన్న అన్నారు. కేవలం ఒక ముదిరాజ్ వర్గానికే కాకుండా ముదిరాజ్ బిడ్డగా ఆయన పేదల కష్టాలు తెలిసి ఉన్నవాళ్ల గడీలను బద్దలు కొట్టి పేదలకు పంచిపెట్టిన మహనీయుడని కొనియాడారు. అలాంటి మహనీయుడి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్ర ను పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈమేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. వచ్చే జయంతి నాటికి పండుగ సాయన్న విగ్రహాన్ని మక్తల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. పండుగ సాయన్న ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్ ,డైరెక్టర్లు పసుల రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ,నాయకులు వాకిటి అంజయ్య, కావలి శ్రీహరి,తిరుపతి నర్సింలు, కట్ట వెంకటేష్ ,వల్లంపల్లి లక్ష్మణ్ ,గోవర్ధన్, కున్సి నాగేందర్ ,వాకిటి శ్యామ్ ,కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా ఏ రవికుమార్ కట్ట వెంకటేష్ కె.నాగిరెడ్డి ,నీల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కనీస అవసరాలు మరిచిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

### - ఇల్లు లేని నిరుపేదలందరికీ 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
### - మార్నింగ్ వాక్‌లో 2వ వార్డులో పర్యటించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కనీస అవసరాలను పూర్తిగా మరిచిపోయిందని అక్కడక్కడ కొన్ని భవనాలు నిర్మించి అదే అభివృద్ధి అంటూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.. గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి 2వ వార్డులో మార్నింగ్ వాక్ చేసి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అంటేనే వెనకబడిన ప్రాంతాలు, గల్లీల అభివృద్ధిని కోరుకునేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో ఎమ్మెల్యే మేఘారెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. వార్డులోని ప్రజలతో కలివిడిగా తిరుగుతూ వారి యోగక్షేమాలు, వార్డులోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం 19 నెలల్లోనే అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం, రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు.గతంలో కొన్ని బిల్డింగ్స్ కట్టి అదే అభివృద్ధి అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని, ప్రజలు మాత్రం కర్రు కాల్చి వాత పెట్టి ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. ప్రజలకు కనీస అవసరాలు అయినా మౌలిక వసతులు కూడా గత ప్రభుత్వం కల్పించలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పటికే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, దాదాపు లక్ష యాభై వేల ప్రైవేటు ఉద్యోగాల నియామకాలు చేశామని, ఒక ప్రణాళికబద్ధంగా నియామకాలు చేయడం వల్ల ఒక్క పొరపాటు కూడా జరగలేదని అన్నారు. మార్నింగ్ వాక్ చేయడం అంటేనే ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం అని, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించి ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ రమాదేవి, మధుసూదన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, బొంబాయి మన్నెంకొండ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన శాఖలో ఉపాధి అవకాశాలు

### - హార్టికల్చర్ పాలిటెక్నిక్ కోర్సులకు ఈనెల 19న స్పాట్ కౌన్సెలింగ్
### - మోజర్ల ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య





**పెద్దమందడి మేజర్‌న్యూస్:** 2025-26 సంవత్సరానికి గాను శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని హార్టికల్చర్ పాలిటెక్నిక్ కోర్సులలో అడ్మిషన్ల కోరకు ఈనెల 19న స్పాట్ అడ్మిషన్లు జరగనున్నాయని మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ఇప్పటికే అప్లికేషన్స్ నమోదు చేసిన, 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అవసరమైన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో జూలై 19న,శనివారం ఉదయం 10 గంటల లోపు శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చర్ యూనివర్సిటీ, ములుగు (సిద్దిపేటజిల్లా)లోని పరిపాలన భవనంలో జరిగే స్పాట్ కౌన్సెలింగ్కు హాజరు కావాలన్నారు. దరఖాస్తు చేయని విద్యార్థులు సైతం ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో నేరుగా హాజరు కావచ్చు అని తెలిపారు. మరింత సమాచారం కోసం 77805 09322, 76830 53157 నెంబర్లలో సంప్రదించగలరు. మోజర్లలోని కొల్లాపూర్ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు కావాల్సిన నిపుణులైన బోధన, బోధనేతర సిబ్బందితో పాటు హాస్టల్ వసతి, ప్రయోగశాలలు, తోటల విస్తీర్ణం మోజర్లలోని కళాశాలలో ఉన్నది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ముఖ్యంగా వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల విద్యార్థులకు ఇక్కడి ప్రాంగణం దగ్గరగా ఉంది. కాబట్టి ఇక్కడ అడ్మిషన్లు తీసుకుంటే వాళ్లకు అన్ని విధాల మేలుగా ఉంటుంది అని పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పిడిగం సైదయ్య చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు మెండు ఉద్యాన డిప్లమో పూర్తి చేసిన విద్యార్థులకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ఉద్యాన పంటల విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యం, ఉద్యాన ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో, భవిష్యత్తులో శిక్షణ పొందిన ఉద్యాన మానవ వనరులకు మేలైన ఉపాధి అవకాశాలు ఉంటాయి అని డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. ప్రత్యేకించి గ్రామీణ యువత ఉద్యాన డిప్లమా పూర్తి చేసినట్లయితే ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. నర్సరీ మొదలుకొని చీడపీడల యాజమాన్యం, ఉద్యాన పంటల శాస్త్రీయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో మెలకువలు అలాగే పంట కోత అనంతరం విలువల జోడింపు వంటి అంశాలపై విద్యార్థులకు డిప్లమా లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుంది. రెండు సంవత్సరాల ఉద్యాన డిప్లమా పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యాన పరిశ్రమలు, ఆయిల్ ఫామ్ పరిశ్రమలు తోపాటు అనేక విభాగాలలో ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. నేరుగా బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో హార్టి సెట్ ద్వారా సీటు సంపాదించవచ్చు. విత్తన, పురుగుమందులు, ఎరువుల కంపెనీల్లో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయి.

## రైతులకు అండగా బిజెపి : కలెక్టరేట్ ధర్నాలో రైతులకు మద్దతుగా బిజెపి నాయకులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** గద్వాల నడిగడ్డలో సీడ్ ఉత్పత్తిలో పత్తి రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని బిజెపి ప్రశ్నిస్తున్నది. వారం రోజుల క్రితం పత్తి రైతులకు జరుగుతున్న అన్యాయంపై పాత బస్టాండ్‌లో ధర్నా నిర్వహించామని దాని ఫలితంగానే అధికారులలో చలనం వచ్చిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు తెలిపారు. కలెక్టరేట్లో నిర్వహించిన ధర్నాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ విత్తనాలు ఇచ్చిన కంపెనీలో ఎంత పంట పండిన తీసుకోవాలని రెండు క్వింటాలే కొంటామని చెప్పడం మోసం చేసినట్టని వివరించారు ప్రభుత్వం విత్తన కంపెనీలు సీడ్ ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టర్ రేట్‌లో కంపెనీలు, ఆర్గనైజర్లపై నిర్వహిస్తున్న సమావేశంలో తమకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దిగివచ్చిన కంపెనీలు. తాము రైతులకు అండగా ఉండి రైతుల పక్కన పోరాటం చేశామని అదేవిధంగా అధికారులకు సూచనలు చేయడంతో వారు కంపెనీ అధినేతలతో గట్టిగా మాట్లాడి కంపెనీ దిగివచ్చే విధంగా చేయడంపై జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రైతుల పండించిన పంట మొత్తం కంపెనీలు తీసుకుంటాయని చెప్పడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ రైతుల పక్షాన ఉంటుందని వారికి ఏ సమస్య వచ్చిన తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరములు పట్టణ అధ్యక్షురాలు బాలిక జయశ్రీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరూర్ కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజవర్గంలోని ఊట్కూర్ మండలానికి చెందిన బాధితులకు గురువారం మంత్రి వాకిటి శ్రీహరి నియోజకవర్గ కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 22 మందికి అందజేశారు. పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని అన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని అయ్యవారి పల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ చెర్మెన్ ఆటికె. చిన్నయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించుకొని ప్రభుత్వం నుండి వచ్చే బిల్లులు పొందాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,కాంగ్రెస్ నాయకులు బాలవర్ధన్ రెడ్డి, రాము, నర్సప్ప పాల్గొన్నారు.

## ఎంపీ అరుణకు శుభాకాంక్షలు



**కృష్ణ మేజర్‌న్యూస్:** హైదరాబాద్ భారత ఆహార సంస్థ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్‌గా మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు అరుణమ్మ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బీజేపీ ఉమ్మడి మండలం నాయకులు ఎంపీ అరుణమ్మ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఇటీవల బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎన్. రామచందర్ రావును మర్యాదపూర్వ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, మాజీ అధ్యక్షులు జయనంద్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్, ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, తిమ్మప్ప సభ్యులు సాబు గౌడ్ ,జనార్దన్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దకొత్తపల్లి సమస్యలు ఆలకించండి










**పెద్దకొత్తపల్లి. (మేజర్ న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది వర్షం పడితే ప్రతి రూమ్ కారుతుంది. మండల కేంద్రంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులకు బస్టాండ్ లేదు. పెద్ద కార్పాములో నిర్మించిన విజయ డైరీ పెరుగు, పాలసీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభించలేదు, రూర్బన్ నిధుల కింద మంజూరైన పశువైద్యశాలను నిర్మించారు కానీ ఇప్పటివరకు ప్రారంభించలేదు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సమస్యలకు పరిష్కారం చూపుతారని మండల ప్రజల ఎదురుచూపులు. మండల కేంద్రంలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. వివరాల్లోకెళితే మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చూడటానికే ఉంది తప్ప పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని వర్షం పడితే నీటి లీకేజీ తో మందులు తడుస్తున్నాయి. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు, గర్భిణీ స్త్రీలు వైద్యం కోసం వచ్చి వైద్యశాలలో జాయిన్ అయితే వర్షాకాలంలో రూములు కురుస్తూ వర్షం నీళ్లతో నిండుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతేకాదు మండలకేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఏ కళాశాలకు సొంత భవనం లేక ఇరుకు గదులలో విద్యార్థులు అనేకతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయడంతో తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని తెలిపారు. ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కొల్లాపూర్ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో తక్షణమే స్పందించి మా యొక్క కష్టాలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తెలియజేస్తున్నారు. టాయిలెట్స్‌కు మరమ్మతులు వచ్చినప్పుడు ఓనర్ స్పందిస్తే తప్ప పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూర్బన్ నిధుల కింద లక్షలు వెచ్చించి పెద్దకారు పాములను నిర్మించిన విజయ డైరీ పెరుగు తయారి కేంద్రం ఏ పాలసీతలీకరణ కేంద్రాన్ని నిర్మించి యంత్రాలను అమర్చారు కానీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ ప్రాంత రైతులు, పాడి పశువులను ఎక్కువగా పెంచుకుంటున్న తరుణంలో డైరీని ప్రారంభిస్తే రైతులకు మేలు చేసిన వారు అవుతారని పాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రైవేటు వాళ్లకు పాలు పోయడంతో డబ్బులు సరిగా ఇవ్వక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. విద్య,వైద్యం రూర్బన్ నిధుల కింద నిర్మించిన పశు వైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు వెంటనే సొంత భవనాన్ని మంజూరు చేయాలని పెద్దకొత్తపల్లి మండల ప్రజానీకం, రైతులు ముఖ్యమంత్రి కి తెలియజేస్తు న్నారు. ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ప్రాంత బిడ్డగా, ఇక్కడి స్థితిగతులు తెలిసిన ముఖ్యమంత్రిగా మా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని, ఎలాంటి సమస్యలు రాకుండా విత్తన కంపెనీలు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ సమావేశ హాల్‌లో పత్తి విత్తన కొనుగులుపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి విత్తనాలు జిల్లాలో ప్రధాన ఆదాయ మార్గమని జిల్లాలో 40 వేల ఎకరాల్లో రైతులు పత్తి విత్తన సాగు చేస్తున్నారని తెలిపారు. 35 కంపెనీల ద్వారా పంపిణీ చేసిన విత్తనాల ప్రకారంగా రైతులు పండించిన సీడ్ పత్తి విత్తనాలను వారికి లాభం చేకూరే విధంగా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల అపోహలను తొలగించే విధంగా కంపెనీలు పండిన పూర్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు లిఖితపూర్వక హామీ పత్రం వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రైతుల శ్రమను వృథా చేయకుండా వారు పండించిన పంట మొత్తాన్ని సీడ్ కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన సమస్యను పరిష్కరించే విధంగా పూర్తి సహకారం అందించాలని కంపెనీ ప్రతినిధులు కలెక్టర్ సూచించారు. రైతుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలను ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, గత రెండు రోజులుగా బింగి దొడ్డిలో నాలుగు గంటల పాటు రోడ్డుపై రైతుల ధర్నా వల్ల అనేక లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తాయని తెలిపారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని,వారికి న్యాయం జరిగేలా ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈరోజు జరిగిన సంఘటనలపై అపోహలు నమ్మరాదన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా యంత్రాంగానికి తెలియపరిచినట్లయితే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లతో మాట్లాడి, సీడ్ పత్తి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనేలా కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి ఈ మేరకు లిఖితపూర్వక హామీ పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అపోహలను నమ్మవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏడిఏ సంగీతలక్ష్మి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలుచేయాలి : రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్



**వంగూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు వాగ్దానాలను అమలు చేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్ అన్నారు. గురువారం గాజర గ్రామంలో నిర్వహించిన బిజెపి రచ్చబండ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగ్యా నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పిందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఆడబిడ్డకు నెలకు2500 ఇస్తానని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్న ఇంతవరకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని విమర్శించారు. దీంతోపాటు డిగ్రీ చదువుతున్నటువంటి అమ్మాయిలకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేశారని అలాగే పింఛన్లు నాలుగువేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి మోసపూరిత హామీలు ఇవ్వడం జరిగిందని దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ జిల్లా నాయకులు బల్మూరు జానకమ్మ సైదులు బిజెపి మండల అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి నాయకులు సంజీవరావు జగన్మోహన్ రెడ్డి సైదులు కొమ్ము మల్లేష్ సురేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## టీచర్లకు కొండంత అండ పీఆర్టీయూ-టీఎస్
### - జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నిరంతరం పీఆర్టీయూ-టీఎస్ సంఘం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ యాదవ్ అన్నారు.గురువారం పీఆర్టీయూ-టీఎస్ సంఘం ఆధ్వర్యంలో మండలపరిధిలోని యన్మన్ గండ్ల, ఇప్పటూరు, కారుకొండ, కూచూర్, లింగంపల్లి, నవాబుపేట గ్రామాలలోని పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు పీఆర్టీయూ-టీఎస్ సంఘంలో సభ్యత్వం పొందడం ఒకవరంగా భావించాలని, ఉపాధ్యాయులకు ఏ సమస్య ఉన్న ఈ సంఘం పోరాడుతుందని, జిపిఎఫ్, పిఆర్సి, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల విడుదల, హెల్త్ కార్డుల మంజూరు వంటి సమస్యలపై ప్రభుత్వ దృష్టికి సంఘం తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగ్య నాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం దశరథ్ నాయక్,సాల్వా చారి,మండల అధ్యక్షులుయాదయ్య,మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్,మాజీ అధ్యక్షులు సదశివుడు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కృష్ణ సాగర్,శ్రీనివాస్ రెడ్డి, డా.శ్రీనివాస్, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు అరుణదేవి,మండల అసోసియేట్ అధ్యక్షులు మల్లికార్జుణ రాజు, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాల్లో కౌడి (చిన్న) పీర్ల సందడి



**లింగాల, మేజర్ న్యూస్:** కౌడి (చిన్న) పీర్ల ఉత్సవాలలో భాగంగా మండల పరిధిలోని గ్రామ గ్రామాల్లో సందడి నెలకొంది. మతసామరస్యానికి ప్రత్యేకమైన మొహరం ముగిసిన అనంతరం లింగాల, అంబటిపల్లి రాయవరం, కోమటికుంట,ధారారం, శాయిన్ పేట తదితర గ్రామాలలో పీర్లచావిడిలో కౌడి పీర్లు కొలువు తీరాయి. కుల మతాలకు అతీతంగా ప్రజలు చిన్న పీర్ల ఉత్సవాలలో పాల్గొని దట్టీలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. పీర్ల చావడి ముందు ఏర్పాటు చేసిన అగ్ని గుండం (అలాయి)వద్ద డప్పులకు తగ్గట్టుగా అసైదుల్ల ఆటలు ఆడారు. వివిధ గ్రామాలకు చెందిన కౌడి పీర్లు మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా తిరుగుతుండగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుల మోతల మధ్య భక్తులు లయ బద్దంగా నృత్యం చేస్తుండగా మహిళలు బొడ్డెమ్మలతో పాటలు పాడుతూ యువకులు కోలాటమాడుతూ కౌడి పీర్ల వేడుకలను సాంప్రదాయ రీతిలో ఘనంగా జరుపుకుంటున్నారు. చిన్న పీర్ల పండుగ వేడుకల్లో పిల్లలు డప్పు శబ్దాలకు లయబద్ధంగా నృత్యాలు చేస్తూ కేరింతల కొడుతూ కోలాహలంగా పాల్గొంటుడంతో గ్రామాలలో చిన్న పిల్ల పండగ ఘనంగా జరుగుతున్నది. కొన్ని గ్రామాలలో శుక్రవారం మరి కొన్ని గ్రామాల్లో శనివారం ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

## పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి
### ఎంపీడీఓ సాయి లక్ష్మి కి వినతి పత్రం అందజేత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ఏపీఓ మరియు వివిధ హొదాలో పనిచేస్తున్న వారి జీతాలు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయి.వాటిని వెంటనే మంజూరు చేయాల ని దామరగిద్ద మండల ఎంపీడీఓ సాయి లక్ష్మి కి ఉపాధి హామీ ఏ పి ఓ జయమ్మ ఆధ్వర్యం లో గురువారం వినతి పత్రా న్ని అందేశారు.ఈ సందర్భగా ఎ పి ఓ జయమ్మ మాట్లాడుతూ జీతాలు రాక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ,కుటుంబ పోషణ చాలా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక పోతున్నమన్నారు .ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ,పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమం లో సూర్మి రవి కుమార్,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా కారిణిలకు క్రీడాశాఖ మంత్రి అభినందన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో ఖేలో ఇండియా సౌత్ జోన్ ఉమెన్స్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సైకిల్ రైడర్స్ కు తెలంగాణ క్రీడాశాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి ,జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి ,లక్ష్మారెడ్డి ,కోళ్ల వెంకటేష్ ,పాఠశాల ప్రిన్సిపల్ మంజుల ,పిఈటిలు లావణ్య, మంజుల , ఉపాధ్యాయ బృందము మెడల్స్ ,సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు.

## క్యాంపస్‌లలో సురక్షితంగా లేకపోతే మరి ఎక్కడ సురక్షితంగా ఉంటాం
### - ఎస్ఎఫ్ఐపియూ అధ్యక్షుడు బత్తిని రాము




**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ మేరకు పాలమూరు యూనివర్సిటీ పీజీ కలశాలలో గురువారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తిని రాము మాట్లాడుతూ, ప్రస్తుతం మోదీ ప్రభుత్వపాలనలో, దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో వేధింపులు, దాడులు అన్నీ సాధారణంగా మారిపోయాయి. ఇటీవల ఒడిశాలోని ఫకీర్ మోహన్ కాలేజ్‌లో ఓ విద్యార్థిని క్యాంపస్ లోనే ఆత్మహత్యకు పాల్పడిన ఘటన, విద్యాసంస్థలలోని భద్రతాలోపాలను బట్టబయలు చేస్తోంది. అదే విధంగా పశ్చిమ బెంగాల్‌లోని సౌత్ కాలకత్తా లా కాలేజ్ యూనియన్ కార్యాలయంలో ఓ విద్యార్థిని అత్యాచారానికి గురైంది. మహారాష్ట్రలోని థానే ప్రాంతంలోని ఓ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం బాలికలకు ఒత్తిడి చేసి మాసిక ధర్మ పరిశీలన పేరుతో బలవంతంగా దుస్తులు తీసివేయించారని సమాచారం ఉంది. వేధింపుల తీవ్రత ఉన్నా సంబంధిత అధికారులు ఏటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం అన్నారు. అదేవిధంగా ఓ విద్యార్థిని తీవ్ర కాలిన గాయాలతో మరణించిన ఫకీర్ మోహన్ కాలేజ్‌లో నిందితులను కాపాడడంలో పాలకుల పాత్ర ఉంది. పశ్చిమ బెంగాల్‌లో విద్యాసంస్థల్లో టీఎంసీ ఏర్పాటు చేసిన యూనియన్ కార్యాలయాలు విద్యార్థులపై వేధింపుల కేంద్రాలుగా మారాయని అన్నారు. బీజేపీ-టీఎంసీ మోడల్ విద్యాసంస్థలు నేటి కాలంలో విద్యార్థులకు భద్రత లేకుండా, న్యాయం దక్కకుండా చేస్తున్నాయని నిందితులు మాత్రం ప్రభుత్వ రక్షణలో నిలబడుతున్నారు. ఈ వ్యవస్థను విద్యార్థి ఫ్రంట్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. మానువాది భావజాలాన్ని నమ్మే ఈ వ్యవస్థను కూలదోసేలా, న్యాయం కోసం పోరాడేలా ప్రతి ప్రజాస్వామ్యపు విద్యార్థిని ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రతి యూనివర్సిటీ కేంద్రాలలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా లైంగిక స్పృహ కమిటీ) వ్యవస్థను అమలు చేయాలి అన్నారు.విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలను ఏర్పాటు కల్పించాలని అన్నారు. ఈ ఘోర ఘటనల్లో నిందితులపై కఠిన శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పియు ఉపాధ్యక్షులు శేఖర్, సాయి అభినయ్, నాయకులు సుధాకర్, వినయ్, రాజేష్, రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** బహుజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానాయకుడు పండుగ సాయన్న గారి జయంతి సందర్భంగా, నేడు కొత్తకోట టౌన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కులాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశయాలను, ప్రజల కోసం చేసిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ మాట్లాడుతూ, "జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు 42% బీసీ రిజర్వేషన్లు అమలుచేయాలని ప్రభుత్వం తప్పక చేపట్టాలి. లేకపోతే బీసీ ప్రజలు ఏకమై, కుల ఆధారిత రాజకీయ ఐక్యత కోసం పోరాటం చేస్తారని. బహుజన సమాజానికి రాజకీయాధికారం సాధించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది" అని హెచ్చరించారు. బీఎస్పీ దేవరకద్ర అసెంబ్లీ ఇన్‌చార్జ్ జనంపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, "పండుగ సాయన్న జీవితం బహుజనుల రాజకీయ చైతన్యానికి మార్గదర్శకం. ఆయన కలలైన బహుజనుల రాజ్యాధికారం సాధన కోసం మనం ఐక్యంగా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. జయంతి కార్యక్రమానంతరం స్నేహభోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం స్థానికంగా సామాజిక చైతన్యానికి కేంద్రబిందువుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: మాజీ వార్డు సభ్యులు వెంకటన్న గౌడ్, నరేందర్ సాగర్, బీజేపీ నాయకుడు స్టార్ బాలు, టిడిపి మండల నాయకుడు కిషన్ నాయక్, టీఆర్ఎస్ నాయకుడు చాపల భాస్కర్, తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్, బిసి గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ కన్వీనర్ కొత్త గంగాధర్, మత్స్య సహకార సంఘం నాయకుడు సంద రాములు, రిక్షా సంఘం నాయకుడు లక్ష్మీ పంతులు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు భాస్కర్ నాయి, ఐక్యవేదిక నాయకులు సురేష్, రమేష్ చారి బాలస్వామి పాల్గొన్నారు.

## రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి
### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రైతులు ఉత్పత్తి చేసిన పత్తి విత్తనాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని ఎలాంటి సమస్యలు రాకుండా విత్తన కంపెనీలు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. ఐడీఓసీ సమావేశ హాల్‌లో పత్తి విత్తన కొనుగులుపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి విత్తనాలను కచ్చితంగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి విత్తనాలు జిల్లాలో ప్రధాన ఆదాయ మార్గమని జిల్లాలో 40 వేల ఎకరాల్లో రైతులు పత్తి విత్తన సాగు చేస్తున్నారని తెలిపారు. 35 కంపెనీల ద్వారా పంపిణీ చేసిన విత్తనాల ప్రకారంగా రైతులు పండించిన సీడ్ పత్తి విత్తనాలను వారికి లాభం చేకూరే విధంగా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల అపోహలను తొలగించే విధంగా కంపెనీలు పండిన పూర్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నట్లు లిఖితపూర్వక హామీ పత్రం వెంటనే సమర్పించాలని ఆదేశించారు. రైతుల శ్రమను వృథా చేయకుండా వారు పండించిన పంట మొత్తాన్ని సీడ్ కంపెనీలు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా నిలుస్తుందని,వారికి న్యాయం జరిగేలా ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జరిగిన సంఘటనలపై అపోహలు నమ్మరాదన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన జిల్లా యంత్రాంగానికి తెలియపరిచినట్లయితే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్లతో మాట్లాడి, సీడ్ పత్తి రైతులు పండించిన చివరి గింజ వరకు కొనేలా కంపెనీల ప్రతినిధులను ఒప్పించడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి ఈ మేరకు లిఖితపూర్వక హామీ పత్రం తీసుకోవడం జరిగిందన్నారు. అపోహలను నమ్మవద్దని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుచరిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, సీడ్ కంపెనీల ప్రతినిధులు, సీడ్ ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



**అమరచింత, మేజర్‌న్యూస్:** అమరచింత మున్సిపాలి టీ 9వ వార్డులో గురువారం సాయంత్రం ఐదు గంటలకు శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. అమరచింత పట్టణానికి చెందిన చేనేత కార్మికురాలు తిరుమల చెండపల్లి తిరుమలమ్మ (105) సంవత్సరాలు గత 15 రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. మృతురాలు గత 90 ఏళ్ల నుంచి చేనేత వృత్తిలో ఉంటూ జీవనం సాగించింది. ఆ వృద్ధురాలు మృతి చెందే వరకు చేనేత పనిపై ఉంటూ ఆ కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్నది. శతాధిక వృద్ధురాలకు చనిపోయే వరకు కంటిచూపు, వినికిడి మంచిగా మాట్లాడడం జరిగింది. మృతురాలకు ఇద్దరు కొడుకులు ఉండగా పెద్ద కొడుకు నరసింహులు గత మూడు సంవత్సరాల కిందట మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు ఉన్నారు. రెండవ కుమారుడు ఆదినారాయణకు ముగ్గురు కూతురులు, ఒక కుమారుడు ఉన్నారు. మన్మడ్లు, ముని మన్మన్లు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి అడ్డాకుల మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించి సత్తా చాటాలని అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డాకుల మండల పరిధిలోని పెద్దమునగాల్ చెడ్ లో ఏర్పాటుచేసిన స్థానిక ఎన్నికలపై ఏర్పాటుచేసిన సన్నాక సమావేశంలో మాట్లాడారు. పార్టీ పట్ల విధేయత, ప్రజా సమస్యల పట్ల చొరవ ఉన్న నాయకులకు ప్రాముఖ్యత ఉంటుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు



**అడ్డాకుల,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమితులు అయిన రామచంద్రరావ్ రావు ను గురువారం రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్ ఆధ్వర్యం లో అడ్డాకుల మండల బీ జే పీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల సీనియర్ నాయకుడు మున్నూరు రమేష్, పిల్లి సూర్యనారాయణ, తిరుపతి నాయక్, రాఘవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -ఏఎస్ఐ జనార్ధన్



**నవాబుపేట్ మేజర్న్యూస్:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నవాబుపేట్ ఏఎస్ఐ జనార్ధన్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్స్ వాడుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా జాగ్రత్తగా ఉండాలని,అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్,వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే,మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలను,వృద్ధులను,చదువుకొని ప్రజలను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ పథకాల పేరుతో, రకరకాల పేర్లతో, బ్యాంకులలో ఉన్న డబ్బును దోచుకుంటున్నారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ సత్యం,భాస్కర్ గౌడ్, శంకర్, శెట్టి నాయక్ అధిక సంఖ్యలో యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## నాగన్నపల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం పరిధిలోని నాగన్న పల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి అనే భరిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుల్ల ప్రేమ్ కుమార్ యాదవ్ ఓబిసి మండలం అధ్యక్షులు గోపాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సిరెడ్డి మాధవరెడ్డి %ూ% లక్ష్మారెడ్డి %ణ% లక్ష్మారెడ్డి శ్రీధర్ రెడ్డి శీను ఉప సర్పంచ్ మైబు అంకిల రాములు గద్మలి సత్తన్న హరిజాన్ చెన్నప్ప. సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవరకల నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటూ నిలుస్తున్నారు అని.వారు. అన్నారు.

## ఘనంగా ఆషాడ మాస గోరింటాకు పండగ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఎం జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం ఆషాఢ మాసం గోరింటాకు పండగ ను విద్యార్థినులందరూ, అధ్యాపక బృందం తో కలిసి ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్క సంప్రదాయం కూడ ఏదో ఒక సైన్స్ తో ముడిపడి ఉంటుందని కళాశాల కరెస్పాండెంట్ మేకల రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడ్, అధ్యాపక బృందం ప్రవల్లిక, సంధ్యారాణి, యాదయ్య, నవీన్,బాలరాజు, రామ కృష్ణ, ప్రభాకర్, ఈదమయ్య, శ్రీశైలం, వెంకటయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు భారీగా తరలిరావాలి



**కోడేరు, మేజర్ న్యూస్ :** కొల్లాపూర్ నియోజక వర్గంలోని జటప్రోలులో రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో నేడు నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలని కోడేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు దూ రెడ్డి బ్రదర్స్ సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జటప్రోలు లో నిర్వహించే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ భూమి పూజ అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## రామాలయ దేవాలయానికి 15000 విరాళం అందజేసిన ట్రాక్టర్ యూనియన్ సంఘం



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో రామాలయం దేవాలయం నిర్మాణానికి తమ వంతు సహాయంగా ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు మణివర్ధన్ ఆధ్వర్యంలో రూపాయలు 15000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు శేఖర్, రామచందర్, గొల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ విజయకుమార్ జన్మదిన వేడుకలు



**మదనపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండల%శీ% అజ్జకొల్లు లో బీసీ పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు ఆధ్వర్యంలో నవతెలంగాణ రిపోర్టర్ యంగ్ డైనమిక్ లీడర్ పల్లెపాగు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగానిర్వహించారు. శాలువాతో సన్మానించి విజయ్ కుమార్ కు జన్మదిన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ రవికుమార్, శ్రీకృష్ణ, కావాలి అశోక్ కుమార్, మొగిలి, బి శ్రీనివాసులు, బుచ్చిబాబు, రవి,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు



**కోస్గి మేజర్ న్యూస్:** చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. గురువారం కోస్గిలో 100 రోజుల కార్యచరణ కార్యక్రమం లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండార్స్ వారిచే ఫుడ్ స్టాల్స్ మరియు హ్యాండ్ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించి వీధి వ్యాపారులు చేతితో తయారు చేసిన వస్తువులను పరిశీలించారు. విధి వ్యాపారులకు ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా రుణాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డికే అరుణను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్న పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గురువారం హైద్రాబాద్ లని కార్యాల యంలో బిజెపి రాష్ట్ర సీని యర్ నాయకులు నాగు రావు నామాజీ,కే.రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ అధ్య క్షుడు పగుడా కుల శ్రీనివాసు లు, జిల్లానాయకులు ఎం.భాస్కర్, తిరుపతిరెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సవాయి గూడెం గ్రామానికి చెందిన %దీ=ూ% కార్యకర్త వెంకట్ రెడ్డి గారు స్వర్గస్తులైనారు . ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసి మనో ధైర్యాని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు కే,మాణిక్యం, డేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రామ్, ఏర్వ సాయి ప్రసాద్ యాదవ్,ఏ మెహన్ రెడ్డి, డేగ చంద్రశేఖర్ రెడ్డి, అంజి నాయుడు, తులసి రామకృష్ణ, ఎన్ రామకృష్ణ, పి శ్రీనివాసులు, గుండాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితులకు రిమాండ్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** అచ్చంపేట మండలం లింగోటం గ్రామానికి చెందిన కొరపాల రేనయ్య తండ్రి వెంకటయ్య అనే అతను తన యొక్క కారు నెంబర్ ప్లేట్లకు గుర్తు పట్టకుండా బురద పూసి తనతో పాటు తన అల్లుడైన బల్లుల ఆంజనేయులు తండ్రి వెంకటయ్య, ఉప్పునుంతల గ్రామం మరియు వారి స్నేహితుడైన మొగిలి ఆంజనేయులు తండ్రి రాములు, గ్రామం ఉప్పునుంతల కలిసి రేణయ్య యొక్క కారులో వస్తూ రంగాపూర్ శివారులో ఒంటరిగా పొలం నుండి ఇంటికి పోతున్న మహిళ వద్ద కారు ఆపి కారులో నుండి ఆంజనేయులు కిందికి దిగి ఆమె మెడలో ఉన్న నల్లపూసల దండ లాక్కొని పారిపోయినారు.దీనిపై వంగూరు పోలీసులు స్నాచింగ్ కేసు నమోదు చేసి రెండు రోజులలో కేసును చేదించి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించాము అని సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి వెల్దండ, ఎస్సై వంగూర్ మహేష్ గారు ఒక ప్రకటనలో తెలిపినారు.

## కుంటలో పడి ప్రమాద వశాత్తూ వ్యక్తి మృతి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నల్ల కుంట లో పడి ప్రమాద వశాత్తూ వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... పట్టణంలోని వాల్మీకి నగర్ కాలనీకి చెందిన నాగరాజు(30) మతి స్థిమితం సరిగ్గా లేదని పేర్కొన్నారు. గత రెండేళ్ల క్రితం మృతుడి భార్య మరణించడంతో గత కొంతలంగా మతి స్థిమితం లేకుండా తిరిగేవాడని ఇంటి నుంచి బయటకు వెళ్లి రెండు మూడు రోజుల తర్వాత వచ్చే వాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే క్రమంలో బుధవారం ఇంట్లో నుంచి వెళ్లిన నాగరాజు గురువారం నల్లకుంట చెరువులో ప్రమాద వశాత్తూ పడి మరణించినట్లు పేర్కొన్నారు. మృతుడి తమ్ముడు నవీన్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సి ఐ కమలాకర్ తెలిపారు.

## విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో సత్తా చాటాలి : మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్‌న్యూస్:** విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణ కేంద్రంలోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల ఉట్కూరులో ఖేలో ఇండియా సైక్లింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 72 మంది విద్యార్థినిలకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినిలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మీ పాఠశాలలకు, తల్లిదండ్రులకు, గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలక్రిష్ణారెడ్డి, గురుకుల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఇతర నాయకులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుంది

### - మండల విద్యాశాఖాధికారి : ఎస్ కృష్ణా రెడ్డి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎంపీపీఎస్ మొగల్ మడక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్ కృష్ణారెడ్డి సందర్శించడం జరిగింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనలో టిఎల్‌ఎం, లెస్సన్ ప్లాన్స్ ఉపయోగిస్తూ కృత్యాధార పద్ధతిలో బోధించాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతతో పెట్టాలని, వారానికి మూడు గ్రుడ్లుపెట్టాలని.. మధ్యాహ్నభోజన నిర్వాహకులు పరిశుభ్రతను పాటించాలని, శుభ్రమైన నీటితో భోజనం తయారు చేసి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, వర్క్‌బుక్స్, యూనిఫామ్స్ అందజేయడం జరిగిందని ఏఎల్ – ఏఎక్స్‌ఎల్ డిజిటల్ భోధన ద్వారా స్లో లెర్నర్స్ కు అర్థవంతంగా తెలుగు, గణితంలను నేర్చుకుంటున్నారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకంతో విద్యార్థులను పంపించడం వలన గత విద్యా సంవత్సరం కంటే ఈ సంవత్సరం అడ్మిషన్స్ బాగా పెరిగాయని ఎంఈఓ కృష్ణా రెడ్డి తెలిపారు.

## ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్ బి.యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఉద్యాన వాన శాఖ ఆధ్వర్యంలో జిల్లా మిషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని అధికారుల కు సూచించారు. విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, బ్యాంకులు, ఉపాధి హామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకము ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు తదితర వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు. ప్రతి నెలకు ఒకరోజు రైతు వేదికలో మండలస్థాయి అధికారులు సంబంధిత శాఖలతో రైతుల సమావేశాలు నిర్వహించి, పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, రైతులకు లబ్ధిచేకూరేలా గ్రామ స్థాయిలో కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, పరిశ్రమల శాఖ జి.యం. రామ లింగేశ్వర్ గౌడ్, కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్మమ్మ, ఏడీఏ సంగీత లక్ష్మి, ఫారెస్ట్ అధికారి పర్వేజ్ అహ్మద్, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ మోహన్, ఉద్యానవాన, వ్యవసాయ శాఖ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
### - దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నాడు ఏర్పాటుచేసిన.ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్. దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై మొదటగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి అనంతరం వారు. మాట్లాడుతూ వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని, ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లపాటు మహిళలను మోసం చేసిందని మండిపడ్డారు. “బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, డబుల్?బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి, మాయమాటలతో మోసం చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు 500 కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి, సన్న బియ్యం పంపిణీ, రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయల బోనస్ తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో, ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్లు రుణాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని అందులో భాగంగా మొదటి ఏడాదిలోనే లక్ష్యానికి మించి రూ.21600 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశామని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు మహిళా శక్తి క్యాంటిన్లు, పెరటి కోళ్ల పెంపకం, మిల్క్ డైరీలు, అంతేకాక. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర వ్యాప్తంగా 150 బస్సులు ఇచ్చి, ఆర్టీసీతో ఒప్పందం చేయించి మహిళా సంఘాలను వ్యాపారంలో భాగ్యస్వామ్యులను చేశామని, అంతేకాక పెట్రోల్ బంకుల యాజమాన్యులను చేశామని, విద్యార్థుల స్కూల్ డ్రెస్సులు కుట్టడం వంటి పనులను మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. తదనంతరం మహిళా శక్తి సంబరాల్లో భాగంగా 2487 మహిళా సంఘాలకు 2 కోట్ల 78 లక్షల 28 వేల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, 255 మహిళా సంఘాలకు 25 కోట్ల 20 లక్షల 25000 వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్ లను, దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల, భూత్పూర్, సిసి కుంట మండలాల మహిళ సమైక్య సంఘాలు బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ వారికి అద్దెకివ్వడంతో వచ్చిన ఆదాయంకు సంబంధించి 2 లక్షల ఎనిమిది వేల రూపాయల చెక్కును, మహిళా సంఘాల సంబంధించిన 18 మంది సభ్యుల లోన్ బీమా మొత్తం 18 లక్షల 9 వేల రూపాయల చెక్కు ను జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి మహిళా సంఘాలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జియంఆర్ ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ మండలాల మహిళలు. అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

### - ఎమ్మెల్యే డాక్టర్ కుచ్‌కుల రాజేష్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్:** నియోజక ॅవర్గంలోని గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నిధులను వెచ్చించి నిరంతరం కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కూచి కుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. తెలకపల్లి లో గురువారం రూ. 15 లక్షలు వెచ్చించి చేపట్టిన మురుగునీటి కాలువ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి వైద్య సిబ్బంది పనితీరును ఆరా తీశారు. వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటినీరు పోశారు. అదేవిధంగా మండలంలోని పెద్దపల్లిలో ఇందిరమ్మ ఇల్లు, పెద్దపల్లి నుంచి మరికల్ వరకు రూ.2.40 కోట్లు వెచ్చించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా పెద్దపెల్లి నుంచి మండలం కేంద్రమైన తెలకపల్లి వరకు ఆర్టీసీ బస్సును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రమణారావు వైస్ చైర్మన్ జంగయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు అధికారులు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ సూర్య బాలగౌడ్ మార్కెట్ డైరెక్టర్ బొప్పల్లి తిరుపతయ్య రాజు కిరణ్ ఎల్ల స్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేద్దాం : ఐకెపిఏపీఎం మల్లేష్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఐకేపీ ఏపీఎం మల్లేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఈ సి, వివో ఏ లకు సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఐకెపి ఎపిఎం మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వివో భి లు సమర్థవంతంగా పనిచేయాలంటే గ్రామ సంఘం నిర్మాణం సమావేశాలు పదాధికారుల విధుల బాధ్యతలు అందించే సేవల గురించి తెలియపరచడం జరిగిందని తెలిపారు. గ్రామ సంఘాలకు అభివృద్ధి జరిగే రుణాల గురించి, పలు అంశాల గురించి చర్చించుకున్నారు .అదేవిధంగా ఈ నెల 19న మహిళా శక్తి సంబరాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, అకౌంటెంట్ కవిత, సీసీలు కేశవులు, నరేష్, భద్రునాయక్, వివో ఏలు నరేష్ గౌడ్, వెంకటేష్, మహిళా సమైక్య అధ్యక్షులు ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా :
పాన్‌గల్, పెబ్బేరు, ఖిల్లఘణపురం, కొత్తకోట, వీపనగండ్ల, వనపర్తి క్రైమ్, ఆత్మకూర్, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
9948271112